- జిల్లాలో ఎనిమిది కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఈ ఏడాది 3.5 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు
- ఇప్పటికే రైతులు సాగు చేసిన పంట వివరాలు నమోదు చేస్తున్న అధికారులు

పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం



కౌటాల జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు (ఫైల్)

చింతలమానేపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పత్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు సీసీఐ ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మార్కెట్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలల్లో సౌకర్యాలు, మార్గదర్శకాలు, ఇతర మౌళిక వసతులు తదితర వాటిపై ఆరా తీశారు. రెబ్బెన మండలంలోని కొండపల్లి, వాంకిడి, ఆసిఫాబాద్‌లో రెండు కేంద్రాలు, జైనూరు, కాగజ్‌నగర్, సిర్పూర్(టీ), కౌటాలలో ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే మార్కెట్లో తక్కువ ధర ఉంటే సీసీఐ కొనుగోలు పత్తిని కొనుగోలు చేస్తుంది. ఎక్కువ ధర ఉంటే సీసీఐ అవసరం ఉండదు. రైతులు నేరుగా వ్యాపారులకే విక్రయిస్తారు. విపణిలో తక్కువ ధర ఉండి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఎక్కవ ధర ఉంటే క్రయ విక్రయాల్లో అక్రమాలు చోటు చేసుకుంటాయి. బినామీల పేరున విక్రయాలు జరిగే అవకాశం ఉంటుందన్న ఆరోపణలున్నాయి. అయితే ఈ ఏడాది పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా మరింత పక్కాగా పత్తి విక్రయాలను జరుపాలని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుండగా అందులో మెజార్టీ స్థాయిలో 3,35,363 ఎకరాల్లో పత్తి పంటనే సాగు చేస్తున్నారు. దీని ద్వారా 35 లక్షల క్వింటాళ్లపైనే దిగుబడి అంచనా వేస్తుండగా వాతావరణ పరిస్థితులు, అధిక వర్షాల కారణంగా దిగుబడిలో హెచ్చు తగ్గులు ఉండే అవకాశం ఉన్న ది. ఇప్పటికే రైతులు సాగు చేసిన పంట వివరాలు అధికారులు నమోదు చేస్తున్నారు.

మద్దతు ధరపై అసంతృప్తి..

ఆరుగాలం కాయ కష్టం చేసి, పండించిన పంటలకు కనీస మద్దతు ధర రావడం లేదని కొంతకా లంగా రైతులు వాపోతున్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పత్తిపంట మద్దతు ధరలు కూడా కంటి తుడుపు చర్యగానే ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఈయేడు పత్తికి క్వింటాలుకు 8,110 రూ పాయల మద్దతు ధర ప్రకటించారు. గత ఏడాది క్వింటాలు పత్తి మద్దతు ధర 7,521 రూపా యలు ఉండగా, ఈ సంవత్సరం అంతకంటే 589 రూపాయలు ఎక్కువగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సీసీఐలో విక్ర యాలు జరిపితే కష్టమే మిగులు తుందని, ప్రైవేటు ఆశ్రయించడమే మేలన్న ఆలోచనలో రైతు లు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు మార్కెట్లో ధర ఎక్కువ లభించే అవకాశాలు ఉండడంతో అటువై పే రైతులు మొగ్గు చూపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సాగు ఖర్చులు పెరగడం, దిగుబడి తగ్గే అవకాశాలు ఉండటంతో గిట్టుబాటు ధర కోసం రైతులు వేచి ఉండే అవకాశాలు ఉన్నాయి.

కొనుగోళ్లకు కొత్త యాప్..

కపాస్ కిసాన్ పేరిట సీసీఐ కొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది. స్లాట్ బుకింగ్ ద్వారా పత్తి కొనుగో లు చేపట్టి జాప్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టనున్నారు. రైతులు నేరుగా ప్లే స్టోర్ నుండి కిసాన్ కపాస్ పేరిట ఉన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పట్టాదారు పాసు పుస్తకంతో పాటు పత్తి సాగు చేసిన భూమి సర్వేనంబర్, ఆధార్, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలి. లేకుంటే ఆయా క్లస్టర్ల పరిధిలో ఉంటే ఏఈవోల వద్ద నమో దు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమాధికారి సజీవన్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, నాయకుల మల్లయ్య, రవీందర్, భూమయ్య, సతీష్, మధుకర్, శంకర్, మారుతి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా అజీజోద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరె పెంటు, ఈజీఎస్ ఏపీఓ శ్రావణ్‌కుమార్, ఎస్ఆర్‌పీ రవి, కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను వదిలేసింది

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను గాలికి వదిలి డ్రామాలు ఆడుతోందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. కలెక్టరేట్ ఎదుట గత పదిహేను రోజులుగా తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్ డెయిలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సమ్మె చేపడుతున్న కార్మికులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సరస్వతీ, అలీబీన్ అహ్మద్, బలరాంనాయక్, రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో కార్యక్రమంకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని 'శుభ్రమైన గాలి- ఆరోగ్యవంతమైన ప్రజలు' అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నినాదంతో పర్యావరణ రక్షణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పర్యావరణ కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని చెప్పారు. నియంత్రణ దిశగా చెట్లు నాటడం తక్కువ దూరాలకు వాహనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా గాలి నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని చెప్పారు. విద్యార్థుల చిన్నతనం నుంచే సమతుల్య వాతావరణాన్ని సమిష్టించడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించా రు. కార్యక్రమంలో పర్యావరణ విద్య అంబాసిడర్, జాతీయ హరిత దళం జిల్లా సమన్వయకర్త మధుకర్, మెప్మా అధికారి మోతిరాం, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు వెంకటేశ్వరరావు

రెబ్బెన, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని ఇంటర్మీడియట్ రాష్ట్ర పరిశీలకుడు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అతియాఖానం అధ్యక్షతన నిర్వహించిన మెగా తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి డీఐఈవో రాందాస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థులు కళాశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన ముఖ గుర్తింపు హాజరు పక్కాగా అమలు చేయాలన్నారు. ఫలితాలు మెరుగు పర్చడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశానికి తప్పని సరిగా హాజరై విద్యార్థుల పురోగతి తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది రాష్ట్ర అబ్జర్వర్‌ను, జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి రాందాస్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి అధ్యాపకులు బతుకమ్మ వేడుకలను నిర్వహజించారు. ఆదివారం నుంచి ప్రారంభయ్యే సెలవులను వృథా చేయకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లాకు చేరుకున్న బతుకమ్మ చీరలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెబరు 26 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండగను పురస్కరించుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న బతుకమ్మ చీరలు శుక్రవారం జిల్లా కేంద్రంకు చేరుకున్నాయి. జిల్లాకు వచ్చిన చీరలను జిల్లాలోని ఆయా గోదాంలకు తరలించారు. జిల్లాకు 102992 చీరలకు గాను 30718 చీరలు వచ్చాయి. వచ్చిన బతుకమ్మ చీరలను జైనూరు గోదాంలో 3937 చీరలు, రాంపూర్ గోదాంకు 19680 చీరలు, కౌటాల గోదాంకు 7101 చీరలను తరలించినట్లు డీపీఎం యాదగిరి తెలిపారు. మిగితా చీరలు మరో రెండు రోజుల్లో రానున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధి హామీ పనుల్లో నిధుల దుర్వినియోగం

- ప్రజా వేదికలో అధికారుల వెల్లడి
- రికవరీకి ఆదేశాలు



వివరాలు పరిశీలిస్తున్న అధికారులు

వాంకిడి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలం సమావేశ మందిరంలో 2045-25సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 28 గ్రామ పంచాయ తీలలో 69153228 కోట్ల పనులు చేపట్టగా జరిగిన పనులపై డీఆర్పీలు ఇటీవల చేసిన తనిఖీల్లో ఉపాధిహామీ పథకంలో రూ. 3,98,283 దుర్వినియోగం జరిగినట్లు ఎస్ఆర్‌పీ రవి వెల్లడించారు. పలు గ్రామాల్లో పర్కులేషన్ ట్యాంక్‌లు నిర్మించినా వర్షాకాలంలో అవి కొట్టుకుపోవడం, మరి కొన్ని గ్రామాల్లో కుంటలను చదును చేసి రైతులు వ్యవసాయ పంటలు పండించడంతో నిధులు దుర్వినియోమైనట్లు తనిఖీ బృందం వెల్లడించింది. బినామి పేర్లతో కూలీల డబ్బులు కాజేయడం, అర్హులైన వారికి జాబ్‌కార్డులు ఇవ్వక పోవడం, కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు కొంత మంది మేట్లు సొంతంగా వాడుకోవడం, ఒక్కో ఇంట్లో రెండేసి జాబ్‌కార్డులు ఇవ్వడం లాంటి సంఘటనలు తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధిహామీ పనులు ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా ఉండాలని ప్రజలకు అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని డీఆర్‌డీవో దత్తారాం ఈసందర్భంగా పేర్కొన్నారు. మండలంలో చేపట్టిన పనులపై టీఏ, ఎఫ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు ఉపయోగకరంగా లేకుండా పోయాయని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో నిర్మించిన పర్కులేషన్ ట్యాంక్‌లను రైతులు చదును చేసి పత్తి పంటలు పండించారని అన్నారు. దీంతో లక్షల రూపాయలు వృధా అయ్యాయని చెప్పారు. ఎవరైతే రైతులు పీటీ ట్యాంకులను చదును చేసి పత్తి పంటలు వేశారో వారికి నోటీసులు జారీ చేసి రికవరీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధిహామీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన టీఏ, ఎఫ్ఏ, కార్యదర్శుల కు రూ. 50 వేలు జరిమానా విధించడంతో పాటు 1,79, 499 నిధులకు సంబంధించిన పనులపై సిబ్బంది వివరణకు అధికారులు ఆదేశించారు. దుర్వినియోగ మైన రూ. 1,68, 784 నిధులను సంబంధిత టీఏ, ఎఫ్ఏ, కార్యర్శుల ద్వారా రికవరీ చేయనున్నట్లు అధికారులు అన్నారు. బినామి పేర్లపై కూలీ డబ్బులు తీసుకున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. విధులకు గైర్హాజరవుతున్న సోనాపూర్ ఎఫ్ఏ చందును సస్పెండ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అక్రమాలను పాల్పడితే చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఆర్ చంద్రశేఖర్, డీవీవో అంజనేయులు, ఎస్‌టీఎం వేణు, అంబుస్‌మెన్ సాయి శ్రీ, ఎంపీడీఓ ఖాజాఅజీజోద్దిన్, ఈజీఎస్ ఏపీఎం శ్రావణ్, పీఏసీఎస్ చైర్మన్ జాబిరె పెంటు, ఎస్ఆర్‌పీ రవి ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న గిరిజన మంత్రిత్వ శాఖ ప్రత్యేక అధికారులు

జైనూర్/ లింగాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సమగ్రాభివృద్ధే ధ్యేయం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆది కర్మ యోగి అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నా యని గిరిజన మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి తజెందర్‌సింగ్ అన్నారు. మండలంలోని ఉషేగాం, లింగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గిరిజనులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ఈ ప్రాంతంలో అక్కడక్కడ అపరిశుభ్రత ఉందని దాని మూలంగా అనారోగ్యం కలుగుతోందని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఉషేగాంలో డప్పులు వాయిద్యాలతో అధికారులకు గిరిజనులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమాన్ మందిరంలో తజెందర్‌సింగ్‌తో పాటు అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం అధికారులు ఆదివాసి మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని నృత్యాలు చేశారు. అధికారులకు గ్రామస్థులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీడీ రమాదేవి, ఎంపీడీవోలు సుధాకర్‌రెడ్డి, రాంచందర్, ఎంపీవోలు మోహన్, రజనికాంత్ రెడ్డి, ఎస్సీఈఆర్పీలు రాథోడ్ రవిందర్, చవ్హాన్ రవిందర్, ఉయిక శంకర్, ఏపీఎంలు సూర్యకాంత్, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు కుంర భగ్వంత్‌రావ్, గేడాం జల్పత్‌రావ్, మాజీ సర్పంచ్ ఉయిక రమాకాంత్, సమాఖ్య కోశాధికారి కుంర సుమిత్ర బాయి, గ్రామ పటేల్ పెందుర్ అమృత్‌రావ్, యూత్ నాయకులు దుర్వ నగేష్, సీతాబాయి, సంతోష్, మేస్రాం పార్వతీబాయి, శశోదాబాయి, సావిత్రబాయి పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే ధ్యేయం

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు పోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేసిన ప్రగతి నివేదికలను తెలంగాణ రైసింగ్-2024 పేరిట ఉన్న పుస్తకాలను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల్లో తాము చేసిన అభివృద్ధి ప్రజలకు కండ్లకు కట్టే విధంగా దాపరికాలు చూపడానికి ప్రగతి నివేదికలు రూపొందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకుల బాలేష్‌గౌడ్, చరణ్, రమేష్, మునీర్, శివప్రసాద్, బలరాం, ఖయ్యూమ్ పాల్గొన్నారు.

సభ్యులను గుర్తించాలి

వాంకిడి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొత్త సంఘాల ఏర్పాటు కోసం సభ్యులను గుర్తించాలని ఐకేపీ ఏపీఎం కొనయ్య అన్నారు. ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య సభ్యులకు, ఐకేపీ సిబ్బందికి శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయడానికి సభ్యులు కృషి చేయాలని చెప్పారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు రికవరీ చేయాలని సూచించారు. స్కూల్ యూనిఫాం కుట్టిన వాళ్లకు మొదటి విడత మొత్తం 84 స్కూళ్లకు గాను 5332 మంది విద్యార్థుల దుస్తులకు రూ.264900 అకౌంట్లలో జమ చేశామని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, అలాగే కనీస వేతనం రూ.26 వేలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలు తదితర సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్లు అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలేష్, సుభాష్, వెంకటేష్, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): పెండింగ్ వేతనాలు చెల్లించాలని శుక్రవారం కలెక్టర్‌కు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నగేష్, విలాస్, శంకర్, ఇతర నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు పుష్పలత, వాణి, విలాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండలం మోడిఝరి గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఇందిరా ఫెలోషిప్ ఆధ్వ ర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నాయకులు లక్ష్మణ్, మునీర్ అహ్మద్, కుసుంరావు, సుజాయత్, ఇంద్రబాయి, ప్రతిభ, మహేశ్వరి, కౌసల్య, యశోద పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత, శారద దేవి మండపాల వద్ద శుక్రవారం మహిళలు కుంకు మార్చన పూజలు చేశారు. న

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో దుర్గాదేవి వద్ద శుక్రవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌గూడకు చెందిన విద్యార్థిని సపూరపాతీమా నీట్-2025లో ప్రతిభ చాటి హైదరాబాద్‌లోని అయాన్ మెడికల్ కళాశాలలో సీటు సాధించడంతో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విద్యార్థినిని సన్మానించారు. కార్యక్రమంలో మార్లవాయి మాజీ సర్పంచ్ ప్రతిభ, మహ్మద్ సుజాయిత్ ఖాన్, సయీద్‌ఖాన్‌లు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఇందిరా నగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ శ్రీమహంకాళీ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఐదో రోజు శ్రీ లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఖైరిగూడ ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.నరంఏదర్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, మేనేజర్ శంకర్, ఐఏటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో బెజ్జూరు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకన్నారు. కార్యక్రమంలో నాయకులు బషరత్‌ఖాన్, సకారాం, మహేష్, అమీరుద్దీన్, జావీద్ అలీ, జావీద్ హుస్సేన్, నేందర్‌గౌడ్, ఇస్తారు, శ్రీనివాస్, శేఖర్, శంకర్, పురుషోత్తం, సాయి, వెంకన్న, అమృత, ఖాజా షమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సుధాకర్, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బీఆర్ఎస్‌లో చేరడంతో మండలం కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): పెంచికలపేట మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన నల్గొండ సాగర్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.13,500 చెక్కును శుక్రవారం బీజేపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మధుకర్, నాగన్న, ప్రభాకర్, భాస్కర్, వైకుంఠం, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

750 గ్రాముల గంజాయి, ఆటో స్వాధీనం



మాట్లాడుతున్న సీఐ శశిధర్‌రెడ్డి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి ముఠా సభ్యులు మందమర్రి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 750 గ్రాముల గంజాయితోపాటు నగదు, తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మందమర్రి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శశిధర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం మందమర్రి పోలీసులతో పాటు రామగుండం టాస్క్‌ఫోర్స్ టీం స్థానిక టోల్‌ప్లాజా వద్ద గల రెస్ట్ ఏరియాలో నిఘా ఏర్పాటు చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈజ్‌గాం గ్రామానికి చెందిన గంజాయి విక్రయదారుడు తరుణ్ సర్కార్, మంచిర్యాల జిల్లా కేంద్రం తిలక్‌నగర్‌కు చెందిన షేక్ అజీజ్, వనం సాయిక్రిష్ణ అనే ముగ్గురు వ్యక్తులు గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. వారిని విచారించగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో తరుణ్ సర్కార్ అనే వ్యక్తి ఒరిస్సా నుంచి తక్కువ ధరకు తీసుకొచ్చి మంచిర్యాల ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు ఇతర జిల్లాలో కూడా గంజాయి విక్రయిస్తున్నారా అనే కోణంలో విచారణ సాగుతుందని సీఐ తెలిపారు. గంజాయి విలువ 15వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వారికి సంబంధించిన మూడు స్మార్ట్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పది లీటర్ల నాటు సారా పట్టివేత

చింతలమానేపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబాడీహెట్టి గ్రామ నుంచి నాటు సారా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేసి 10 లీటర్ల నాటు సారాను, ఒక ద్విచక్ర వాహనం, మొబైల్‌ఫోన్‌ను స్వాధీన పర్చుకుని లంబాడీహెట్టి గ్రామానికి చెందిన జర్పుల అమర్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. దాడిలో ఎస్సైలు లోభానంద్, సురేష్, పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్‌తో కలిసి అన్ని శాఖల అధికారులతో బతుకమ్మ పండగ సంబరాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన ఆవరణ బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో బతుకమ్మ సంబరాలపై హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బతుకమ్మ ముగింపు రోజున అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జనం చేసే చెరువులు, వాగుల వద్ద పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

పల్లె సదుపాయాలపై సమగ్ర సర్వే



- పారదర్శకంగా పంచాయతీల పాలన
- ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన కేంద్రం

బెజ్జూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లోని మౌలిక సదుపాయాలపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తున్నాయి. ఇప్పుడున్న వసతులు, ఇంకా ఏమైనా కల్పించాల్సి ఉందా అన్న అంశాలను గుర్తిస్తున్నాయి. తాజాగా కేంద్రం ప్రత్యేక సర్వే చేపడుతోంది. గ్రామాల్లో సొంత ఆదాయ వనరులను పెంపొందించడం, వాటి సాయంతో వసతులు కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. సర్వే వివరాల నమోదుకు 'సమర్థ పంచాయతీ' యాప్ అందుబాటులోకి తెచ్చారు. వివరాల నమోదు ప్రక్రియ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పర్యవేక్షణలో త్వరలో ప్రారంభించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 335గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

పంచాయతీల వారీగా..

యాప్‌లో గ్రామపంచాయతీల వారీగా కార్యదర్శులు వనరుల సమగ్ర వివరాలను నమోదు చేయనున్నారు. ఈ వివరాలు ఎంపీడీవోలకు అందుతాయి. వారి ద్వారా కేంద్రానికి అన్ని పంచాయతీల సమాచారం అందుతుంది. ఇంకా చేపట్టాల్సిన పనులు- నిధుల అంచనాలు రూపొందిస్తారు. ఎంపీడీవో ఛైర్మన్‌గా, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఏర్పాటయ్యే కమిటీ వాటిని పరిశీలిస్తుంది. సర్వే చేయాల్సిన తీరుపై అన్ని మండలాల ఎంపీడీవోలకు ఇటీవల అవగాహన కల్పించారు. వారు కార్యదర్శులకు యాప్ గురించి వివరిస్తారు. త్వరలో అన్ని గ్రామాల్లో ఏకకాలంలో వసతులు గుర్తించి, వివరాలు, నిక్షిప్తం చేస్తారు. ఇంకా పూర్తి మార్గదర్శకాలు అందాల్సి ఉంది.

చివరి పంచాయతీ వరకు..

ఈ గ్రామ్ స్వరాజ్ కార్యక్రమం ద్వారా చివరి పంచాయతీ పంచాయతీ వరకు డిజిట లైజేషన్ అవుతుంది. ఇందులో నిధుల ట్రాకింగ్, పథకాల అమలు, పరిపాలన, ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. బడ్జెట్ గ్రాంట్లు, గ్రామస్థుల ఆమోదం, ప్రణాళికలు అభివృద్ధి. వార్షిక ప్రణాళిక, అభివృద్ధి పనులకు సాయం, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఉపయోగపడుతుంది. ప్రాజెక్టు ఆమోదం, గ్రామసభల నిర్ణయాలు, బడ్జెట్ ప్రతిపాదనలు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, స్వచ్ఛ భారత్ మిషన్ సాధనకు కృషి చేస్తారు. మురు గునీటి తొలగింపు, మరుగుదొడ్ల నిర్మాణ పర్యవేక్షణ. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల సాధనకు కృషి చేస్తారు.

నమోదు ఇలా..

గ్రామ జనాభా, పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆరోగ్య ఉపకేంద్రం, గ్రంథాలయం, కమ్యూనిటీ భవనాలు, రైతువేదిక, ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం, పాల సేకరణ కేంద్రాలు నమోదు చేస్తారు. వైకుంఠధామం, పల్లె నర్సరీ, ప్రకృతి వనం, క్రీడాప్రాంగణం, మహిళా స్వయం ఉపాధి యూనిట్లు, స్వయం సహాయక సంఘాలు, వీధి దీపా లు, కుళాయిలు, బోరు బావులు, మోటార్లు, మురుగు కాల్వలు, రోడ్లు, వంతెనలు, ఇంకుడుగుంతలు, పారి శుధ్య ట్రాక్టర్లు, ట్రాలీలు, నీటి ట్యాంకర్లు నమోదవుతాయి.

నేడు అన్ని మండలాల్లో యూరియా పంపిణీ

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పీఏసీఎస్, రైతు వేదికల్లో శనివారం యూరియా పంపిణీ ఉంటుందని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గానికి 700 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించారని పేర్కొన్నారు. ఆదివారం సెలవు, సోమవారం సద్దుల బతుకమ్మ పండుగల సందర్భంగా యూరియా పంపిణీ ఉండదని, తిరిగి మంగళ, బుధవారాల్లో ఉంటుందని తెలిపారు.

పోషకాహారం తీసుకోవాలి

దహెగాం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూర్య అన్నారు. శుక్రవారం దహెగాం మండలం ఇట్యాల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమా సం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలు, పండ్లు, ఆకు కూరలు సమృద్ధిగా తీసుకోవాలన్నారు. కాలానికి అనుగుణంగా లభించే పండ్లు తీసుకోవాలన్నారు. అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమా దేవి, సమీరా, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

అచ్చెల్లిలో విషాదం

- ఎలుగుబంటి దాడిలో దంపతుల మృతి
- అనాథలుగా మారిన పిల్లలు



మృతి చెందిన దూలం శేఖర్, సుశీల(ఫైల్)

సిర్పూర్(టి), సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి గ్రామంలో విషాదం నెలకొంది. పశువులను మేతకు తరలించిన దంప తులపై ఎలుగుబంటి దాడి చేయడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. దీంతో వారి నలుగురు పిల్లలు అనాథలుగా మారారు. అటవీ శాఖ, పోలీసు అధికారుల కథనం ప్రకారం.. అచ్చెల్లి గ్రామానికి చెం దిన దూలం శేఖర్(45), దూలం సుశీల(38) భా ర్యాభర్తలు, వీరికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. వీరు గ్రామంలో పశువులు కాస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గురువారం పెద్దబండ అటవీ ప్రాంతానికి పశువులను మేతకు తరలించారు. వెళ్లారు. సాయంత్రం శేఖర్, సుశీల ఇంటికి చేరలేదు. కానీ పశువుల మాత్రం ఇంటికి చేరుకున్నా యి. దీంతో ఆందోళనకు గురైన పిల్లలు ఈ విషయా న్ని బంధువులకు చెప్పారు. చీకట్లో అడవిలో గాలిం చినా ఆచూకీ లభించలేదు. శేఖర్ వద్ద ఉన్న సెల్‌కు ఫోన్ చేసినప్పటికీ రింగ్ వస్తున్నా ఎత్తడం లేదు. మరింత భయాందోళనకు గురైన పిల్లలు తక్షణమే ఎస్సై సురేష్‌కు సమాచారం అందించి తండ్రి ఫోన్ నంబర్‌ను ఇచ్చారు. దీంతో కౌటాల సీఐ సంతోష్, ఎస్సై సురేష్ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టి రాత్రి 12 గంటల ప్రాంతంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఉన్న స్థలానికి చేరుకుని అక్కడ పడి ఉన్న మృతదేహాలను గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎలుగుబంటి దాడి చేసిన ఆనవాళ్లు క నిపిం చడంతో మృతదేహాలను రాత్రి సిర్పూర్(టి) ఆసుపత్రి మార్చురీకి తర లించారు. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదోద్దీన్, డీఎఫ్‌వో సుశాంత్ సంఘటన స్థలా న్ని పరిశీలించారు. సంఘటనతో అచ్చెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నలుగురు పిల్లలు అనాథలయ్యారని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.



తల్లిదండ్రుల మృతితో అనాథలైన పిల్లలు

కుటుంబంలో ఒకరికి ఉద్యోగం..

ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన దూలం శేఖర్, సుశీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగంతో పాటు వైల్డ్ లైఫ్ ద్వారా ఇద్దరి పేరిట రూ.20 లక్షల చొప్పున నష్ట పరిహారం ఇస్తామని డీఎఫ్‌వో సుశాంత్ అన్నారు. ఎలుగుబంటి దాడి చేయడంతోనే శేఖర్, సుశీలలు మృతి చెందారని అన్నారు. మృతుల అంత్యక్రియల కోసం అటవీ శాఖ నుంచి రూ.20 వేల తక్షణ సాయం అందజేశారు. అటవీ శాఖ తరఫు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్, ఎఫ్ఎస్‌వో, ఎఫ్‌బీవోలు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..

సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి దాడిలో భార్యభర్తలైన దూలం శేఖర్, దూలం సుశీల కుటుంబీకులను ఆదుకుంటామని ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. శుక్రవారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతదేహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ పిల్లలకు ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇల్లు, ఐదు ఎకరాల భూమితో పాటు పిల్లల విద్యావైద్య పరంగా ఆదుకుంటామని చెప్పారు. ఇన్‌చార్జి మంత్రి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖలకు ఎమ్మెల్సీ దండె విఠల్ ఫోన్‌లో విషయం తెలిపారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. మృతుల అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

నవోదయలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, విద్యార్థినులు

కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లోని నవోదయ విద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పాల్గొని విద్యార్థులతో కసిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ తెలంగాణాలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



పోషణ ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

జైనూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జైనూర్ సీడీపీవో ఇందిర కోరారు. స్థానిక సీడీపీవో కార్యాలయం ఆవరణంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి ఆదేల మేరకు అంగన్‌వాడీ టీచర్లు, పోషకులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సంరక్షణ కోసం పోషకులు ప్రముఖ పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లతో కలిసి సీడీపీవో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎల్డీసీ సత్యనారాయణ, సూపర్ వైజర్ సోంబాయి, సిబ్బంది చందు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కృషితోనే దీపావళి బోనస్

శ్రీరాంపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీఎంఎస్ కృషితోనే దీపావళి బోనస్ రూ.1,03,000లుగా నిర్ణయమైందని ఆ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. శ్రీరాంపూర్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ యూనియన్ జాతీయ నాయకులు గతేడాది రూ.93,750గా ఉన్న బోనస్‌ను రూ. 1,03,000లుగా పెంచేందుకు తీవ్ర కృషి చేశారన్నారు. దీనివల్ల కార్మికులు ఒక్కొక్కరికి రూ.9250 పెరిగిందని అన్నారు. ఏరియా ఉపాధ్య క్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి సారంగపాణి, ఏరియా కార్యదర్శి రాజేందర్, కేంద్ర కార్యదర్శి ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులు బొంపెల్లి రమేష్, మేకల స్వామి పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ రూ.1.03లక్షలు



సమావేశంలో పాల్గొన్న నాయకులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఫెర్మార్మెన్స్‌డ్ లింక్డ్ రివార్డ్ (పీఎల్ఆర్) రూ.1,03,000లుగా నిర్ణయించారు. ఇది గతంకంటే రూ. 9250 ఎక్కువ. అలాగే కాంట్రాక్ట్ కార్మికు లకు సైతం 8.33 శాతం ఇచ్చేందుకు కోల్ ఇండియా యాజమాన్యం ఒప్పుకుంది. ఈ మేరకు జాతీయ సంఘాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఢిల్లీలోని కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) కార్యాలయంలో గురువారం సాయం త్రం సమావేశం ప్రారంభ మైంది. ముందుగా కాంట్రాక్ట్ కార్మికుల గురించి చర్చ జరిగింది. నిబంధనల ప్రకారం వారికి 8.33 బోనస్ అందించాలని యూనియన్లు ప్రతిపాదించగా, సీఐఎల్ యాజమాన్యం అంగీకరించింది. కాగా యూనియన్లు రూ.1,15,000లుగా దీపా వళి బోనస్‌ను ప్రతిపాదించగా, యాజమాన్యం రూ. 98,000 మాత్రమే ఇస్తామని చెప్పారు. కానీ నాయకులు ఒప్పుకోలేదు. మూడు దఫాలకు కూడా కుదరకపోవడం తో యూనియన్లు సమావే శాన్ని బహిష్కరించాయి. దిగివచ్చిన యాజమాన్యం నాలుగో దఫా చర్చల్లో రూ.1,03,000లు ఇచ్చేందుకు ఒప్పుకుంది. ఈ బోనస్ గతేడాది రూ.93,750లుగా ఉంది. వాస్తవానికి ఈ నెల 22వ తేదీన డిసైడ్ కావాల్సి ఉండగా, ఐఎన్‌టీయూసీ అంతర్గత విషయం కోర్టు పరిధిలో ఉండడంతో సమావేశం 25వ తేదీకి వాయిదా పడింది. చివరకు కోర్టు అనుమతితో వారు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో బీఎంస్ నుంచి సుధీర్ గుడె, పవన్ కుమార్, సుజిత్ సింగ్, హెచ్ఎంఎస్ నుంచి శివ్ కాంత్ పాండే, శివ్ కుమార్ యాదవ్, రియాజ్ అహ్మద్, ఏఐటీయూసీ నుంచి రామేంద్ర కుమార్, హరిద్వార్‌సింగ్, సీఐటీయూ నుంచి రామానందన్, ఆర్‌పీసింగ్ పాల్గొన్నారు.



ప్రభుత్వం చొరవ చూపాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

మందమర్రిటౌన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య అన్నారు. మందమర్రిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు గత ప్రభుత్వం లాభాల వాటా నుంచి 2 వేల కోట్లు సంస్థ అభివృద్ధికి అని తీసుకున్నారని తెలిపారు. ఇటీవల 2024-25 ఆర్థిక సంవత్సరానికి లాభాల వాటా నుంచి రూ. 4 వేల కోట్లను ప్రభుత్వం కట్ చేసిందని తెలిపారు. ఈ డబ్బులను గనుల ఏర్పాటుకు, అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలన్నారు.. సమావేశంలో నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, రాంలాల్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

29న లాభాల వాటా చెల్లింపు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు ఈ నెల 29వ తేదీన లాభాల వాటా చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఈ నెల 22న జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కో కార్మికుడికి 34 శాతం చొప్పున రూ.1,95,610లను అందించనున్నట్లు తెలిపారు. దీంతో సింగరేణివ్యాప్తంగా ఉన్న 41 వేల మంది కార్మికులకు 819 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో పడనున్నాయి. అయితే ఆ రోజు చెల్లించే తేదీని ప్రకటించలేదు. శుక్రవారం రాత్రి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను సంప్రదించి లాభాలా వాటా చెల్లించాలని కోరగా, ఈ నెల 29న చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఐఎన్‌టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్టీపీపీకి అవార్డు



అవార్డు అందుకుంటున్న అధికారులు

జైపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం బెస్ట్ యాష్ మేనేజ్‌మెంట్ అండ్ యుటిలైజేషన్ ఇనిషియేటివ్ అవార్డును కైవసం చేసుకుంది. మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారి ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడం పట్ల సంస్థ డైరెక్టర్ ఈఅండ్ఎం తిరుమలరావు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఈ అవార్డును సింగరేణి తరుపున డీజీఎం స్వామిరాజు , ఈఈ పాల్ వినీత్‌లు డైరెక్టర్ సిస్టం ఆపరేషన్ గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, డాక్టర్ ఆర్. కృపాదం చీఫ్ సైంటిస్టు చేతుల మీదుగా అందుకున్నారు.

సింగరేణి లారీలను అడ్డుకుని నిరసన



నిరసన తెలియజేస్తున్న స్థానికులు

కాసిపేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కాసిపేట 1వ గని అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానికులు కాసిపేట బంకర్ వద్ద లారీలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముత్యంపల్లి మాజీ ఉపసర్పంచు బోయిని తిరుపతియాదవ్ మాట్లాడుతూ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం మూలంగా కాసిపేట గని నుంచి వెలువడే వృధా నీరు కాసిపేట క్రీడామైదానంలోకి చేరుతుందని చెప్పారు. దీంతో మార్నింగ్ వాకర్స్‌తో పాటు క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఎవరు స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే మందమర్రి జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోలేటి స్వామి,మైదం రమేష్, యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత ఉద్యోగుల బాధ్యత

శ్రీరాంపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గనుల్లో విద్యుత్ భద్రత ఉద్యోగుల బాధ్యత అని సౌత్ సెంట్రల్ జోన్ డీజీఎంఎస్(ఎలక్ట్రికల్) రాజ్‌కుమార్, సౌత్ జోన్ డీడీఎంఎస్(ఎలక్ట్రికల్) కోమల్ అన్నారు. శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన జీఎం కార్యాలయంలో విద్యుత్ భద్రతను పెంపొందించేందుకు సురక్షితమైన పని పద్ధతులను స్వీకరించడం అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ ఏర్పాటు చేయగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఏరియా ఇంజనీర్ టి రమణారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు రామ కృష్ణారావు, నాగరాజు, గనుల గ్రూప్ ఇంజ నీర్లు సాంబశివరావు, శ్రీనివాసభట్టాచార్య, మోహన్, శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్‌కే స్కూల్ చైర్మన్ జన్మదిన వేడుక



ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న రాఘవేంద్ర విద్యాసంస్థల ఉద్యోగులు

లక్సెట్టిపేట, సెప్టెంబరు, 26 (ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట పట్టణంలోని ఆర్‌కే (రాఘవేంద్ర-క్రిష్ణవేణి) హైస్కూల్లో విద్యాసంస్థల చైర్మన్, జన్నారం మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, పేరెంట్ కమిటీ మెంబర్ గంప రమేష్, రాఘవేంద్ర విద్యాసంస్థల ఉపాధ్యాయులు చుంచ నరేష్, ఎంబడి రమేష్, శేఖర్, శ్రీహరి, హరికృష్ణ, పీఈటీ నగేష్ పాల్గొన్నారు.

నియామకం

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ (టీజేఏఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్‌కు చెందిన అడ్వకేట్ రంగు వేణుకుమార్ నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని అసోసియేషన్ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ జక్కుల వంశీకృష్ణ నియామక పత్రాన్ని అందజేశారు. వేణుకుమార్ మాట్లాడుతూ జూనియర్ అడ్వకేట్ల సమస్యల పరిష్కారానికి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

చీరల పంపిణీ

జన్నారం, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీలో గాంధీనగర్‌లో శుక్రవారం వీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. సభ్యులు భూమారావు, భూమేశ్, సత్యం, సతీష్, శంకర్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను ప్రతి మహిళకు ఇవ్వాలి

తాండూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలను ప్రతి మహిళకు అందించాలని సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ఇస్తున్న బతుకమ్మచీరలను మహిళలందరికి ఇచ్చి గౌరవించాలన్నారు. ప్రభుత్వం కేవలం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోందన్నారు. బతుకమ్మ కానుకగా చీరలను మహిళలందరికీ చీరలను ఇవ్వాలని కోరారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సంబరాలు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పీఎల్ఆర్(దీపావళి) బోనస్ సాధించిన సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పీ 3, 3ఏ గనిపై సంబరాలు నిర్వహించారు. యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు వేదికలు నిర్మించారు.. నీటి వసతి మరిచారు



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు వేదిక జైపూర్ మండల కేంద్రంలోనిది. ఇది గ్రామానికి అర కిలోమీటరు దూరంలో ఉంది. ఈ వేదిక ముందు నుంచే మిషన్ భగీరథ ప్రధాన లైను వెళ్తున్నా నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఉంది. పంచాయతీ నర్సరీ నుంచి అవసరాలకు నీటిని వినియోగిస్తున్నారు. దీంతో ఈ రైతువేదికకు వచ్చే రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న రైతులు

జైపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులకు సాగులో మెళకువలు, సాంకేతిక విధానాలు తెలిపేందుకు రైతు వేదికలను నిర్మించారు. కానీ వసతులు కల్పించడం మర్చిపోయారు. జిల్లాలోని 18 మండలాలను 55 క్లస్టర్లుగా విభజించారు. ప్రతి క్లస్టర్‌కు ఒక్కో వేదిక చొప్పున రూ. 22 లక్షల అంచనా వ్యయంతో నిర్మించారు. కానీ నీటి వసతి లేకపోవడంతో రైతు వేదికల్లో సమావేశాలకు హాజరయ్యే వారు అవస్థలు పడుతున్నారు.

ప్రత్యామ్నాయాలతోనే...

ప్రత్యేక బోర్లు వేసుకునే అవకాశం లేకపోవడంతో మిషన్ భగీరథ ద్వారా నీటివసతి కల్పించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఊరికి దగ్గరగా ఉన్న కొన్ని చోట్ల మాత్రమే మిషన్ భగీరథ కనెక్షన్‌లు ఇవ్వగా కొన్ని రైతు వేదికలు ప్రకృతి వనాలకు దగ్గరగా ఉండడంతో వాటికి అనుబంధంగా ఉన్న బోర్లు, ఇతరత్రా మార్గాల ద్వారా మాత్రమే అడపాదడపా నీటి వసతి అందుతుంది.

నిరుపయోగంగా మరుగుదొడ్లు

లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు వేదికల్లో అన్ని హంగులతో మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో నీటి సౌకర్యం లేక సమావేశాలకు వచ్చే మహిళలు, అధికారులు, రైతులు వాటిని వినియోగించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యూరియా కొరత వల్ల టోకెన్లు, యూరియా బస్తాల కోసం గంటల తరబడి రైతులు రైతువేదికల వద్ద నిలబడి ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో మరుగుదొడ్డికి వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రైతు వేదికల్లో పూర్తిస్థాయిలో నీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

బానోత్ ప్రసాద్, ఏడీఏ, చెన్నూరు

రైతు వేదికల్లో నీటి వసతి లేక ఉద్యోగులతో పాటు అక్కడకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. సమస్యలపై కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశాం. మిషన్‌భగీరథ అధికారులతో మాట్లాడి నీటి వసతి అందేలా చూస్తాం.



జైపూర్ రైతు వేదికలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకు

అటవీ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు

జన్నారం, సెప్టెంబరు26(ఆంధ్రజ్యోతి): అటవీ భూమని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో రామ్మోహన్ హెచ్చరించారు. కవ్వాల్‌టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్ ఇంధన్‌పల్లి రేంజ్ పరిధిలోగల లోత్వాడై అటవీ బీట్‌లో మూడు నెలలుగా కమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు), లింగాపూర్, జైనూర్ మండలాలకు చెందిన ఆదివాసీలు కొందరు కబ్జా చేసి గుడిసెలు వేశారన్నారు. వారిపై అటవీచట్టం కేసులు పెట్టామని ఎఫ్‌డీవో తెలిపారు. శుక్రవారం ఎఫ్‌డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మూడు మండలాలకు చెందిన ఆదివాసులు దట్టమైన అటవి ప్రాంతంలో సుమారు 350 చెట్లను తొలగించారని, మొలకెత్తుతున్న చెట్లను చదును చేశారని వారిపై కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించామన్నారు. మూడు నెలలుగా కౌన్సెలింగ్ నిర్వహించినా ఫలితం లేకపోవడంతో కేసులు తప్పలేదన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సుమారు 350 మందికిపైగా సిబ్బంది, లక్సెట్టిపేట రమణమూర్తి సాయంతో పోలీసు సిబ్బందితో తాత్కాలిక గుడిసెలను తొలగించామన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ అటవిని కాపాడుకున్నామన్నారు. అటవిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ భూమిని కబ్జా చేస్తే కేసులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో అటవి సిబ్బంది పాల్గొన్నారు.



తాత్కాలిక గుడిసెలను తొలగిస్తున్న అధికారులు

క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి



సిబ్బందితో క్షయవ్యాధి సూపర్‌వైజర్ శశికాంత్

కన్నెపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): సత్వర వ్యాధి నిర్ధారణే క్షయ వ్యాధి నివారణకు మార్గమని బెల్లంపల్లి డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శశికాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కన్నెపల్లి క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రెండు వారాలకుపైగా దగ్గు లక్షణాలుంటే క్షయ వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణకు తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. ప్రతీ ఒక్కరు మద్యపానం, పొగాకు నమలడం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అనంతరం క్షయ వ్యాధి శిబిరం నిర్వహించి 119 మందికి పరీక్షలు నిర్వహించారు. 52 మందిని ప్రభుత్వ ఆసుపత్రికి 102 వాహనంలో పరీక్ష కోసం తరలించి మళ్లీ తిరిగి తీసుకువచ్చారు. కార్యక్రమంలో హెల్త్ విజిటర్ ఇందిర, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఎంఎల్‌హెచ్‌పీలు ఉమామహేందర్, శిరీష, కళ్యాణి, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు హేమలత, శ్రీవాణి, రజిత, రేణుక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కన్నెపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 18 మంది లబ్దిదారులకు శుక్రవారం కన్నెపల్లి రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఒడ్డేటి హన్మంతు, మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, మాజీ కోఆప్షన్ మెంబర్ అంకూస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గురుండ్ల సాయి, నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్, సతీష్, ఉన్నారు.

ఆర్థిక సాయం

భీమిని, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న హెల్పర్ భాగ్య ఒక్కగానొక్క కుమారుడు ఏగోళం సాగర్‌గౌడ్ ఇటీవల మృతిచెందాడు. శుక్రవారం సీడీపీవో స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్లు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రావణాసుర వధను నిలిపివేయాలి

బెల్లంపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రావణసురుడి వధను బెల్లంపల్లిలో నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో రావణసురుడి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలోని తిలక్ స్టేడియంలో సంబంధితశాఖ అధికారులు రావణసుర వధకు అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. దళిత సంఘాల అధ్యక్షుడు చిలుక రాజనర్సు, రాజేశ్, ప్రధాన కార్యదర్శి గొమాస రాజం, నాయకులు మాస మురళి, రాజలింగు, మల్లయ్య పాల్గొన్నారు.

ఏటీసీలతో ఉపాధి అవకాశాలు

(5వ పేజీ తరువాయి)

డిమాండ్ పూర్తిగా పడిపోయింది. మారుతున్న కాలానికి అనుగుణంగా వాటిలో సంపూర్ణ శిక్షణ ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం కూడా దీనికి తోడు కావడంతో ఐటీఐ కోర్సుల్లో చేరేవారి సంఖ్య క్రమేణా తగ్గుముఖం పట్టింది. విద్యార్థులకు బోధించేందుకు పూర్తిస్థాయిలో ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపట్టకపోవడం, సొంత భవనాలు శిథిలావస్థకు చేరినా పట్టించుకోకపోవడంతో ఐటీఐలు నామమాత్రంగా మారాయి. ప్రైవేటు సంస్థల పరిస్థితి పక్కనబెడితే ప్రభుత్వ ఐటీఐలో కూడా సీట్లు పూర్తయిన దాఖలాలు అతిస్వల్పంగా ఉండేవి. దీన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐటీఐలను బలోపేతం చేయడం ద్వారా పూర్వవైభవానికి కృషిచేయడమేగాక విద్యార్థులకు మారిన ఇండస్ట్రియల్ రంగంలో కొత్త పోకడలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు పూనుకున్నది.

టాటా గ్రూపుతో కలిసి...

వివిధ ఇండస్ట్రీల అవసరాలకు అనుగుణంగా, విద్యార్థులకు వంద శాతం ప్లేస్‌మెంట్స్ కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం టాటా గ్రూపుతో కలిసి ఏటీసీలను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ఏటీసీలుగా మార్చింది. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాకు నాలుగు ఏటీసీలు మంజూరయ్యాయి. జిల్లా కేంద్రంతో పాటు మందమర్రి, శ్రీరాంపూర్, జన్నారంలో ప్రస్తుతం ఏటీసీలో అడ్మిషన్ ప్రక్రియ కూడా పూర్తయింది. ఆధునిక హంగులతో ఏటీసీ బిల్డింగులను ఒక్కొక్కటి ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించారు. వివిధ రకాల ఆధునిక పరికరాలను అమర్చారు. ప్రతీ ఏటీసీలో మూడు కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. టాటా టెక్నాలజీస్ ఆధ్వర్యంలోనూ ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. విద్యార్థులకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. ఏటీసీలో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఆధునిక టెక్నాలజీలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇస్తున్నారు. ఇండస్ట్రీల అవసరాలకు తగ్గట్లు అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ, మెషినింగ్ టెక్నీషియన్, ఆర్టీషియన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫయర్ (మెకానికల్), ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు టీజీపీఎస్సీ, ఏపీపీఎస్సీ, ఆర్ఆర్‌బీ, డీఆర్డీవో, ఇస్రో, బెల్ వంటి ప్రభుత్వరంగ సంస్థలతోపాటు ప్రైవేటు రంగంలోనూ అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. పాలిటెక్నిక్ లెక్చరర్, ఏటీసీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకూ అవకాశం ఉంటుంది.

విద్యార్థుల భవితకు బాటలు..

వై రమేష్, మంచిర్యాల ఏటీసీ ప్రిన్సిపాల్



ఏటీసీలు విద్యార్థుల భవితకు బంగారు బాట వేస్తాయనడంలో అతిశయోక్తి లేదు. పారిశ్రామిక రంగంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఏటీసీల్లో శిక్షణ లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీల్లో బహుముఖ శిక్షణ అందించడం కోసం చొరవ తీసుకోవడం శుభపరిణామం. ఆధునిక హంగులతో భవన నిర్మాణాలతోపాటు యంత్ర పరికరాలు అందుబాటు లోకి వచ్చాయి.

ఏటీసీలతో అధునాతన సాంకేతిక వృత్తి విద్య



మంచిర్యాల ఏటీసీ సెంటర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్/మందమర్రి రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునాతన సాంకేతిక వృత్తి విద్య అందించేందుకు ప్రభతుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల, మందమర్రిలోని అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు. నిరుద్యోగ యువతకు నూతన పరికరాల ద్వారా అధునాతన సాంకేతిక విద్యను అందించే విధంగా ప్రభుత్వం ఈ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. కలెక్టర్ వెంట అధికారులు ఉన్నారు.

మందమర్రిరూరల్: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్ కుమార్ దీపక్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జల సంరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ జల్ సంచయ్, జల్ భాగీరధి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షిస్తూ శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్‌ను టీజీఈజేఏసీ నాయకులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వేర్వేరుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి, ఎన్‌జీవోఎస్ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు, మల్లయ్య, రాంకుమార్, తిరుపతి, వెంకటేష్, అజ య్, వెంకటేష్, గంగారం, సురేష్, విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీవోలు, టీఏలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: జలశక్తి అభియాన్‌లో పురోగతి సాధించిన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్‌డీవో కిషన్‌ను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క రాజన్న, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు


భీమిని, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : డిజిటల్ క్రాప్ బుకింగ్ పంట నమోదు కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్‌లో శుక్రవారం వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పంటల నమోదు చేపట్టారు. భీమిని క్లస్టర్‌లో రెండువేల ఎకరాలు పైలెట్ ప్రాజెక్టు కింద వెంకటాపూర్‌లో 1,600 ఎకరాలు, వడాలలో 400 ఎకరాలు డిజిటల్ పద్ధతిలో నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. రైతులు సంతోష్, వెంకటేష్, వెంకటేశంపాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జన్నారం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఈ నెల 27 నుంచి 4వ తేదీ వరకు ప్రభుత్వం సెలవు ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏఐటీయుసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ, నాయకులు ఇందయ్య, దుమ్మల రమేశ్, అంగన్‌వాడీ కార్యకర్తలు సరస్వతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా స్థాయిలో సింగరేణికి గుర్తింపు తేవాలి

- ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు - కంపెనీ స్థాయి షటిల్, టీటీ పోటీల ముగింపు



పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న జీఎం

రామగిరి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కోల్‌ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థకు గుర్తింపు తేవాలని ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీ రాణిరుద్రమాదేవి క్రీడాప్రాంగణంలో వర్క్ పీపుల్స్ అండ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కంపెనీ స్థాయి షెటిల్, టీటీ పోటీల ముగింపు కార్యక్రమానికి జీఎంలు శుక్రవారం ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న సీనియర్ క్రీడాకారులను సత్కరించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి శ్రీరాంపూర్, రామగుండం 1,2,3 భూపాల్‌పల్లి మణుగూరు-ఇల్లందు, కార్పొరేట్-కొత్తగూడెం, రీజియన్ల నుంచి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వైవిరావు, కోట రవీందర్‌రెడ్డి, అధికారులు సుదర్శనం, సాయిస్వరూప్, సూపర్ వైజర్స్ నరేందర్‌రెడ్డి, అంజయ్య, క్రీడకారులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం

స్ఫూర్తిదాయకం



మంచిర్యాలలో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక రిజర్వేషన్ సమితి నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సాగిన పోరులో కీలక భూమిక పోషించారన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గౌడ కులస్తులకు కాటమయ్య రక్ష కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం, రజక వృత్తిదారుల సంఘం నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

- జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడ వంద ఫీట్ల రోడ్డులో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు సంగం లక్ష్మణ్, సంగెపు ఎల్లయ్య, కొలిపాక రమేష్, శంకర్, శ్రీకాంత్, వంకర్, ప్రభాకర్,మల్లన్న, స్వామి, చంద్రమొగిలి పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని గుడిపేట 13వ బెటాలియన్‌లో జరిగిన వేడుకల్లో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, అసిస్టెంట్ కమాండెంట్ కాళీదాసు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామగుండం సీపీ

దండేపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పుట్టపాక తిరుపతి, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు అల్వాల సత్యం, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లింగంపల్లి బాపు, నాయకులు సత్యం, వెంకటేష్, రఘు, రమేష్, నవీన్, రమేష్, వినయ్, సాయిప్రశాంత్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: పట్టణంలో జరిగిన కార్యక్రమంలో లక్సెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్, రజక సంఘం సభ్యులు మందపల్లి రాజు, చిన్నలింగయ్య, నస్పూరి లింగయ్య, ఆయిల్ల సతన్న, నస్పూరి సత్తన్న, తిరుపతి, మందపల్లి మున్న, శ్రీనివాస్, శంకర్, భీమన్న, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ ఆరీఫ్, చింత అశోక్‌కుమార్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నాయకులు అంకగౌడ్, సత్యనారాయణగౌడ్, నాగరాజు, సత్యనారాయణ, ఖలీల్, రాజేష్, సుశీలకుమార్, శ్రీను, పెండ్యాల శ్రీకాంత్, జైన్ పాల్గొన్నారు.

మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక: సీపీ

మంచిర్యాల క్రైం: మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్‌లు భీమేష్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.







: లక్సెట్టిపేటల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న మున్సిపల్ కమిషనర్, దండేపల్లిలో రజక సంఘం నాయకులు, 13వ బెటాలియన్‌లో..



సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ రూ.1,03,000

- గతేడాది కంటే రూ. 9,250 ఎక్కువ
- కాంట్రాక్ట్ కార్మికులకు సైతం 8.33 శాతం
- ఢిల్లీలోని సీఐఎల్ కార్యాలయంలో సమావేశం

6

నాడు ఎఫ్ఆర్‌వో.. నేడు ఏఈఎస్


దుర్గం శ్రీరామ్‌కుమార్

జైపూర్, సెప్టెంబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన దుర్గం శ్రీరామ్‌కుమార్ బుధవారం సాయంత్రం ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో స్టేట్ 168వర్యాంకు సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్) పోస్టును దక్కించుకున్నారు. 2019లో మొదట శ్రీరామ్‌కుమార్‌కు ఫారెస్టుశాఖలో రేంజ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం ఆయన తాడ్వాయి డివిజన్ లింగాల రేంజ్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయనను అటవీశాఖ అధికారులు, సిబ్బంది, గ్రామప్రజలు అభినందించారు.

జలమయమైన కాలనీలు


కాలనీలో నిలిచిన నీరు

చెన్నూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి మండలంలోని అస్నాద గ్రామంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. కాలనీలో సరైన మురుగు కాలువలు లేకపోవడంతో వర్షం నీరు రోడ్లపై నిలిచి జలయమంగా మారింది. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

- పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కోర్సులు
- జిల్లాలో నాలుగు చోట్ల రూ. 20 కోట్లతో భవనాల నిర్మాణం
- ఇప్పటికే పూర్తయిన అడ్మిషన్లు
- నేడు జిల్లాలో నాలుగు కేంద్రాలు ప్రారంభం



ఏటీసీలతో ఉపాధి అవకాశాలు

మంచిర్యాల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇండస్ట్రియల్ రంగం వేగంగా మార్పు చెందుతున్న నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది భవిష్యత్తులో ఉన్నతఉద్యోగాల్లో స్థిరపడేందుకు అడ్వాన్స్ టెక్నాలజీసెంటర్లు (ఏటీసీలు) ఎంతగానో ఉపయోగపడతాయి. వివిధ ఇండస్ట్రీల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల తర్ఫీదు నివ్వడమే ఏటీసీల లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఐటీఐ)లను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు కాంగ్రెస్‌ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

● నేడు భవనాల ప్రారంభోత్సవం...

జిల్లాకు మంజూరైన మంచిర్యాల, శ్రీరాంపూర్, మందమర్రి, జన్నారం ఏటీసీ భవనాలను శనివారం అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 65 భవనాలకు ఒకేరోజు ప్రారంభోత్సవం చేస్తుండడం గమనార్హం. మంచిర్యాల ఏటీసీ సెంటర్‌ను అదనపు కలెక్టర్ చంద్రయ్య ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభోత్సవాలు ఉన్నందున మంత్రులు, అధికారులు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు.

●తగ్గిన డిమాండ్ ...

ఒకప్పుడు ఐటీఐలో శిక్షణ పూర్తిచేస్తే తప్పనిసరిగా ఉద్యోగవకాశాలు లభించేవి. ఐటీఐ పూర్తి చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు సైతం ఉండేది. పదో తరగతి పూర్తి చేసిన తరువాత వేలాదిమంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య వైపు వెళ్లకుండా రెండేళ్ల ఐటీఐ కోర్సుల్లో చేరేవారు. అప్పట్లో ఐటీఐల్లో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, వెల్డర్, డీజిల్ మెకానిక్ కోర్సులు అందుబాటులో ఉండేవి. ఐటీఐల్లో చేరి ఆ కోర్సులు పూర్తిచేస్తే సింగరేణి సంస్థతోపాటు విద్యుత్‌శాఖ, ఆర్టీసీ, ఇతర ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో ఉద్యోగఅవకాశాలు పుష్కలంగా లభించేవి. ముఖ్యంగా ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ కోర్సులు పూర్తిచేసిన వారికి వెంటనే ఉద్యోగాలు లభించేవి. మంచిర్యాల జిల్లా విషయానికి వస్తే వేలాదిమంది ఐటీఐ అభ్యర్థులు ఆయా రంగాల్లో ఉద్యోగులుగా స్థిరపడ్డారు. దీంతో ఐటీఐకోర్సుల్లో చేరేందుకు విపరీతమైన పోటీ ఉండేది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ శిక్షణ కేంద్రాలతోపాటు ప్రైవేటు ఐటీఐలు అనేకం పుట్టుకొచ్చాయి. అంతటి నైపుణ్యం కలిగిన ఐటీఐ కోర్సులకు కాలక్రమేణా..

- మిగతా 7లో

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

● కలెక్టర్ కుమార్ దీపక్

7


చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

సమష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి అంజయ్య, ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి స్వరూప అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్‌మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై వారు మాట్లాడారు. మెరుగైన ఫలితాల కోసం కళాశాలల్లో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, తమ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో ఇంటర్ మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు పురస్కారంతో పాటు బహుమతులు అందజేసి సన్మానించారు. సమావేశంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో మాట్లాడుతున్న కళాశాల అధ్యాపకులు

కాసిపేట: కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలను క్రమంతప్పకుండా కళాశాలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, కళాశాలకు వచ్చిన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడే బాధ్యత అధ్యాపకులపై ఉంటుందన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధి, మరమ్మతుల కోసం రూ.4.20 లక్షలను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఖర్చు చేసేందుకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, మదర్స్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపఆల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ కమిటీతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల లెక్చరర్లు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

73 మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 73 మద్యం దుకాణాలకు 2025-27 సంవత్సరానికి గాను గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశామని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి నందగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. స్లాబ్‌ల వారీగా రూ.50 లక్షలు 15, 55లక్షలు 17, 60 లక్షలు 13, 65 లక్షలు 28లుగా నిర్ణయించామని తెలిపారు. ఆరు షెడ్యూల్డ్ తెగలవారికి, 10షెడ్యూల్డు కులాలవారికి, ఆరు గౌడ కులస్తులకు కేటాయించామన్నారు. ఆసక్తిగలవారు అక్టోబరు 18వరకు కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఎంపీడీవోగా బి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ


ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఈ. శ్రీనివాస్

హాజీపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుగ్గారం శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాలుగు నెలలుగా దండేపల్లి ఎంపీవో ప్రసాద్ హాజీపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా కొనసాగారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేట ఎంపీవోగా పనిచేస్తున్న శ్రీనివాస్‌కు హాజీపూర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.

దుర్గమ్మ సన్నిధిలో కుంకుమ పూజలు


లక్షెట్టిపేట గోదావరి రోడ్డులో కుంకుమ పూజల్లో మహిళలు

లక్షెట్టిపేట, సెప్టెంబరు, 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంతో పాటు మండలంలోని తిమ్మాపూర్‌లో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపాల్లో అర్చకుల ఆధ్వర్యంలో మహిళలు వైభవంగా కుంకుమ పూజలను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు ముద్ద ప్రణవ్ శర్మ, కొత్తపల్లి భరద్వాజ్ శర్మ, గొల్లపల్లి రామనందస్వామి విశ్వాస్‌లతో పాటు పలువురు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండపాల నిర్వహకులు మహిళలు, భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని రామారావు పేటలోని హనుమాన్ ఆలయంలో దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత మండలి హనుమాన్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు కుంకుమపూజకు సంబంధించిన సామాగ్రిని కమిటీ సభ్యులు అందించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు. అర్చకులు విశ్వబ్రహ్మ సంపత్ అయ్యగారు పూజ నిర్వహించి అమ్మ వారికి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: మండలంలోని దుర్గామాత మండపాల వద్ద భక్తులు దుర్గామాతకు ప్రత్యేకపూజలు చేశారు. నైవేద్యాలను సమర్పించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

మందమర్రిటౌన్: మందమర్రిఏరియాలోని కేకే5 గనిపై దుర్గమాత


కేకే5గనిలో పూజలు నిర్వహిస్తున్న అధికారులు


మందమర్రిలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హోమయజ్ఞం నిర్వహించారు. ఉదయం గని ప్రాంగణంలోని మైసమ్మ ఆలయంలో గల దుర్గామాత చిత్రపటం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ శంబునాథ్‌పాండే దంపతులు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ దంపతులు, సోమశెట్టి రాజేశం దంపతులు పాల్గొన్నారు. అనంతరం గని ముఖ ద్వారం వద్ద అమ్మవారికి వండిన బోనాలని పెట్టి గుమ్మడికాయ బలిపూజ చేశారు. ఏఐటీయుసీ, ఐఎన్‌టీయుసీ, సీఐటీయు, బీఎంఎస్, హెచ్ఎంఎస్, టీబీజీకెఎస్ నాయకులు పాల్గొన్నారు. ఏరియాలోని అన్నిగనుల డిపార్ట్‌మెంట్ల హెచ్‌వోడీలు కూడ అన్న దాన కార్యక్రమానికి, పూజ కార్యక్రమాలకు హాజరయ్యారు. అంతకుముందు మనేజర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటన్నట్లు తెలిపారు.

● మందమర్రి పట్టణంలోని రెండో జోన్‌లో దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ పాత బస్టాండ్‌లోని మండపంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి


గర్భిణికి సీమంతం చేస్తున్న సూపర్‌వైజర్ వాణి, కార్యకర్తలు

లక్షెట్టిపేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, కిశోర బాలికలు ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట సెక్టార్‌లోని ఎల్లారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోశక మాసం, బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు మహిళలతో బతుకమ్మ ఆడారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేసారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని గూడెం అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలో పోషణమాస కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు పౌష్టికాహారం, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. దండేపల్లి, గూడెం ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, రమాదేవి, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


దండేపల్లిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

దండేపల్లి సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2006-07 సంత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శుక్రవారం నిర్వహించారు. చిన్ననాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. 18ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడంతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి గురువులను సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

పీహెచ్‌సీలో మెగా వైద్య శిబిరం

భీమిని, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భీమిని మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎంహెచ్‌వో అనిత తనిఖీ చేశారు. శిబిరంలో సైక్రియాట్రిస్టు రామ్‌నాయక్, డెంటిస్ట్, పీహెచ్‌సీవైద్యాధికారి అనిల్ కుమార్ పలువురికి వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో డీపీవో ప్రశాంతి, డీపీహెచ్ఎన్ పద్మ, సీహెచ్‌వో జలపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులతో పాటు సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు, సిబ్బందికి వెంకట్రావుపేట ప్రాథమకి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సతీష్, వైద్యురాలు శ్రీజ, మున్సిపల్ మేనేజర్ కల్లెడ రజశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ కట్ల రాకేష్, ఇన్‌చార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీఎంహెచ్‌వో అనిత

నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యవసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపునకు గురైన కుటుంబాలకు శుక్రవారం లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా డిస్టిక్ 320జి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు ప్రత్యేక చొరవతో మంచిర్యాల పట్టణంలోని లయన్స్ భవన్‌లో నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు వేల రూపాయలు విలువచేసే నిత్యావసర వస్తువులను ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ప్రోగ్రాం ప్రిసైడింగ్ ఆఫీసర్ లయన్ డాక్టర్ ఉదారి చంద్ర మోహన్‌గౌడ్ అధ్యక్షతన బాధిత కుటుంబాలకు అందిజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రథమ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ లయన్ గాలిపల్లి వెంకట్, జిల్లా గ్యాటు టీం మెంబర్ ఇనుగుర్తి రమేష్, పీఎస్టీ ఫోరం గొండి వెంకటరమణ , రీజియన్ చైర్మన్ లయన్ కొత్త సురేందర్, రాజేంద్రప్రసాద్, జోన్ చైర్‌పర్సన్ భీమా మల్లేష్, వెంకటేశ్వర్లు, బాలాజీ, రమేష్, క్లబ్ ప్రెసిడెంట్ కారుమూరి చంద్రమౌళి, ఉదయ్ కిరణ్, సుగుణాకర్‌రెడ్డి, పోటు సుధాకర్‌రెడ్డి రామస్వామి, డేగ బాపు, రామ్‌చందర్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

భీమారం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పూలను పూజించే ఏకైక పండగ బతుకమ్మ అని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, డిప్యూటీ తహసీల్దార్ అంజమ్మ, ఎస్‌బీఐ మేనేజర్ సుబ్బారెడ్డి, ఐకేపీ మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి సరిత, కోశాధికారి రాజేశ్వరి, సీసీ రాజ్యలక్ష్మి, అకౌంటెంట్ మహేష్, ఆపరేటర్ సమత, సీఏలు భాగ్యలక్ష్మి, విజయ, స్రవంతి, అనిత, అరుణ, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆకులు, పూలతో జమచేసి బతుకమ్మలు ఒకచోట చేర్చి బతుకమ్మ పాటలతో వేడుకలు జరుపుకున్నారు.



బతుకమ్మలతో కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

మంచిర్యాల కలెక్టరేట్: మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాసగార్డెన్‌లో రెడ్డి మహిళల ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా రెడ్డి సంఘం మహిళ అధ్యక్షురాలు గోనె మణిమాలరెడ్డి, గడ్డం హేమానళిని, విజయలక్ష్మి, మంగారెడ్డి, రజనీరెడ్డి, సుధారాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భీమారంలో బతుకమ్మ ఆడుతున్న ఐకేపీ సిబ్బంది